సాక్షి శ్రీకాకుళం

శుక్రవారం । 16 । ఆగస్టు । 2024



బస్సు ఢీకొని..

బస్సు ఢీకొని ఓ సీఐఎస్ఎఫ్ జవాన్ మృతి చెందాడు. వరలక్ష్మి వ్రతం కోసం వచ్చి ప్రమాదం బారిన పడ్డాడు. - 8లో



సేవకు సత్కారం..

సేవలకు సత్కారం అందింది. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించారు. - 8లో



జిల్లా పోలీసు కార్యాలయంలో..

శ్రీకాకుళం క్రైమ్ : జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఎస్పీ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

న్యూస్‌రీల్

జిల్లా పరిషత్‌లో..



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ

అరసవల్లి: జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ జాతీయ జెండాను ఎగురవేశారు. జెడ్పీ సీఈఓ వెంకటేశ్వరరావు, డిప్యూటీ సీఈఓ వెంకట్రామన్‌ల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు జెడ్పీ యాజమాన్యానికి చెందిన అర్హులకు పదోన్నతులు కల్పిస్తూ జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ ఉత్తర్వులను జారీ చేశారు. పాలకొండ మండల పరిషత్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎ.లోకేశ్వరరావును పాలకొండ పరిపాలనాధికారిగా పదోన్నతి కల్పించారు. అలాగే 10 మంది సబార్డినేట్లను కూడా రికార్డు అసిస్టెంట్, ల్యాబ్ సహాయకులుగా పదోన్నతులు కల్పించారు. జిల్లా పంచాయతీ కార్యాలయంలో డీపీఓ వెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో ఎస్ఈ బెన్ హర్, దేవదాయ శాఖ కార్యాలయంలో డీఈఓ ప్రసాద్‌పట్నాయక్, విద్యుత్ శాఖ సర్కిల్ కార్యాలయంలో ఎస్ఈ నాగిరెడ్డి కృష్ణమూర్తిలు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కలెక్టరేట్‌లో త్రివర్ణ రెపరెపలు

శ్రీకాకుళం పాతబస్టాండ్: కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయనతో పాటు జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఉన్నారు. జెండా వందనం చేసిన తర్వాత అక్కడ ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు.



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

మువ్వన్నెల వెన్నెల

స్వాతంత్ర్య దినోత్సవం నాడు పగలే మువ్వన్నెల వెన్నెల కాచింది. ఊరూవాడా ఎగిరిన త్రివర్ణ పతాకాలతో మూడు రంగుల హరివిల్లు విరబూసింది. జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకలో విద్యార్థులు అద్భుత ప్రదర్శనలతో ఆహూతులను కట్టిపడేశారు. శకటాల ప్రదర్శనలు, కళాకారుల విన్యాసాలు పంద్రాగస్టు పండుగను ఆద్యంతం రక్తి కట్టించాయి. ఎగురుతున్న జెండా సాక్షిగా స్వాతంత్ర్య యోధులకు నివాళులర్పించారు.

- వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవం
- జాతీయ పతాకాన్ని ఎగురవేసిన మంత్రి అచ్చెన్నాయుడు
- ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు



జెండా వందనం చేస్తున్న మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం (పీఎస్ కాలనీ/ శ్రీకాకుళం క్రైం):

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ, మార్కెటింగ్, పశుసంవర్ధక, డైరీ డెవలప్‌మెంట్ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మంత్రితో పాటు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి ఇతర ఉన్నతాధికారులు గౌరవ వందనం స్వీకరించారు. అలాగే మైదానంలో పోలీసులు, సాయుధ దళాలు, హోం గార్డులు, ఎన్‌సీసీ కేడెట్లు గౌరవ వందనం చేశారు. వేడుకల్లో భాగంగా పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఆర్‌సీఎం లయోలా స్కూల్ విద్యార్థులు 'బాలలము మేము' అనే గీతానికి నాట్యం చేశారు. పీఎస్ కాలనీలోని సాయినాథ్ విద్యా మందిర్ విద్యార్థులు 'జయహో జయహో భారత్'కి నృత్యం చేశారు. టంగుటూరి ప్రకాశం పంతులు మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు సిక్కోలు వైభవం నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. పీఎన్ కాలనీ న్యూ సెంట్రల్ స్కూల్ విద్యార్థులు 'వందేమాతరం' గీతానికి అభినయించారు. గార కేజీబీవీ నుంచి 75 మంది విద్యార్థులతో 'ఎలుగెత్తి పాడరా వందేమాతరం' పాటకు ప్రదర్శన చేశారు. ఐటీడీఏ పోస్ట్ మెట్రిక్ విద్యార్థులు ట్రైబల్ ఫోక్ డ్యాన్స్ చేశారు. వీరిలో పీఎన్ కాలనీ న్యూ సెంట్రల్ స్కూల్, గార కేజీబీవీ, శ్రీకాకుళం ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి.

ఆకట్టుకున్న శకటాలు..

శకటాల ప్రదర్శనలు కూడా ఆకట్టుకున్నాయి. ఇందులో ఐసీడీఎస్ శకటానికి ప్రథమ, వ్యవసాయ శాఖకు ద్వితీయ, పౌర సరఫరాల శాఖకు తృతీయ బహుమతులు వచ్చాయి. కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ, పశు సంవర్థక శాఖ, మత్స్య శాఖ, సమగ్ర శిక్ష, ఉద్యానవన శాఖ, గిరిజన సహకార సంస్థ, అగ్నిమాపక శాఖ, డీఆర్‌డీఏ తదితర శాఖల వారు స్టాల్స్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్, జిల్లా రెవెన్యూ అధికారి అప్పారావు, ఆర్డీఓ సీహెచ్ రంగయ్య తదితరులు పాల్గొన్నారు.



స్వాతంత్ర్య సమర యోధుని కుటుంబ సభ్యురాలిని సత్కరిస్తున్న దృశ్యం



జాతీయ పతాకంతో విద్యార్థిని విన్యాసం



ప్రథమ బహుమతి సాధించిన న్యూ సెంట్రల్ స్కూల్ విద్యార్థుల ప్రదర్శన



ద్వితీయ స్థానంలో నిలిచిన కేజీబీవీ గార బాలికల ప్రదర్శన



తృతీయ స్థానంలో శ్రీకాకుళం గిరిజన వసతి గృహ విద్యార్థుల థింసా నృత్యం

1 ఐసీడీఎస్ శకటం



2 వ్యవసాయ శాఖ శకటం



3 పౌరసరఫరాల శాఖ శకటం



సమగ్ర అభివృద్ధే ధ్యేయం

- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా అంతా పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ(పురుషుల) కళాశాల మైదానంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వంద రోజుల ప్రణాళిక, సంవత్సర ప్రణాళికలు లక్ష్యంగా తీసుకొని అవినీతి రహిత పాలన అందించేందుకు సంకల్పంతో పనిచేస్తున్నామని అన్నారు. సేంద్రియ, లాభసాటి, ప్రకృతి వ్యవసాయంవైపు అడుగులు వేస్తున్నామని తెలిపారు. పశు సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. భావనపాడు ఫిషింగ్ హార్బర్‌పై అధ్యయనం కోసం కేంద్రానికి అభ్యర్థన పంపించామన్నారు. బుడగట్లపాలెంలో ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు జరుగుతున్నా యని తెలిపారు. భూగర్భ గనుల శాఖ–ఇసుక సరఫరాలకు ప్రత్యేక పాలసీని తీసుకువచ్చామని, దీని ద్వారా ఉచిత ఇసుకను అందిస్తున్నామని చెప్పారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నామన్నారు. ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణ దశలో ఉందని, నవంబర్‌కు పనులు పూర్తవుతాయని పేర్కొన్నారు. కోడి రామ్మూర్తి స్టేడియం పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని, శ్రీకాకుళం–ఆమదాలవలస రోడ్డుకు మరమ్మతులు చేస్తున్నామని చెప్పారు. విద్యకు కూడా అగ్రపీఠం వేస్తున్నామని తెలిపారు. గిరిజన, మైదాన ప్రాంతాల్లోని బాలింతలు, చిన్నారులు, గర్భిణులకు పౌష్టికాహారం అందజేస్తున్నట్లు వివరించారు. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా హెల్త్ కార్డులు, రూ.25 లక్షలు వరకు ఆరోగ్య బీమాను కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి అభియాన్ కింద క్షయ, ఇతర రోగాలు నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో అందరి సహకారంతో అన్ని వర్గాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

ఇదెక్కడి ఆదర్శం..?

- కేంద్ర, రాష్ట్ర మంత్రుల బంధుప్రీతి
- అచ్చెన్నాయుడు మేనత్త కొడుక్కి పంద్రాగస్టు గిఫ్ట్
- పీఎం కిసాన్ రైతుగా అచ్చెన్నకు బావ వరసైన వ్యక్తి ఎంపిక
- ఢిల్లీలో స్వాతంత్ర్య వేడుకలకు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరు
- ఆదర్శ రైతు కాకపోయినా టీడీపీ నేత ఎంపికపై విమర్శలు



కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుతో దోమ మోహనరావు, పుణ్యవతి దంపతులు



సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం:

దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో జరిగే 78వ స్వాతంత్ర్య వేడుకలకు దేశ వ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన వందలాది మందిని ప్రత్యేక అతిథులుగా మోదీ ప్రభుత్వం ఆహ్వానించింది. అందులో పీఎం కిసాన్ పథకం కింద రాష్ట్రం నుంచి ఐదుగురు రైతు దంపతులకు ఆహ్వానం అందింది. వారిలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మేనత్త కొడుకు, భార్య ఉన్నారు. ఇక్కడి వరకు ఓకే గానీ.. ఆదర్శ రైతు కాకపోయినా వారి పేర్లను ఢిల్లీ వరకు సిఫార్సు చేయడమే జిల్లా వాసులకు విడ్డూరంగా అనిపిస్తోంది. వాస్తవానికి పీఎం కిసాన్ సాయం అందుకుని ఆదర్శ రైతులుగా పేరు సంపాదించిన వారిని మాత్రమే ఈ జాబితాలోకి ఎంపిక చేస్తారు. కానీ ఇక్కడ మాత్రం వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మేనత్త కొడుకు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు మామ వరసైన టీడీపీ నాయకుడు దోమ మోహనరావును, ఆయన భార్య పుణ్యవతిని ఎంపిక చేశారు. వాస్తవంగా ఈయన వ్యవసాయం చేస్తున్నా.. ఆదర్శ రైతుగా ఏనాడూ అనిపించుకోలేదు. టీడీపీలో అచ్చెన్నాయుడు వెనక తిరిగే నాయకుడు మాత్రమే. ఆయనకు ఢిల్లీ నుంచి ఆహ్వానం అందడంపై జిల్లాలోని రైతు వర్గాలు ఆశ్చర్యపోతున్నాయి.

ఆదర్శ రైతులకు మొండిచేయి..

జిల్లాలో అనేక మంది ఆదర్శ రైతులు ఉన్నారు. భూసారానికి అనుగుణంగా నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకుని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అద్భుత ఫలితాలు సాధిస్తున్నారు. కిల్లాంకు చెందిన రువ్వ గోవింద, మబగాంకు చెందిన ధర్మాన గౌరినాయుడు, మాకివలసకు చెందిన గేదెల సింహాచలం, దేవాదికి చెందిన భైరి చిన బాబు, ఈదులవలసకు చెందిన బమ్మిడి ఎర్రయ్య, కోమర్తికి చెందిన ముద్దాడ అప్పలనాయుడు, జోగిపంతులపేటకు చెందిన శ్రీనివాసరావు, నారాయణవలసకు చెందిన సిమ్మ లక్ష్మణరావు, నర్సింబిల్లికి చెందిన ఏళ్ల అప్పన్న, జడూరుకు చెందిన గుండ భాస్కరరావు, అవలింగికి చెందిన ముద్దాడ రోహిణి, గొల్లలవలసకు చెందిన పంచిరెడ్డి సింహాచలం, తోటాడకు చెందిన చింతు లక్ష్మణరావు, దీర్ఘాసికి చెందిన మెండ హేమసుందర్, నక్కలపేటకు చెందిన వరాహ నరసింహం, నిమ్మతొర్లాడకు చెందిన ముద్దాడ కృష్ణారావు, కాంచీపేటకు చెందిన మెండ కోమలి, రామజోగిపేటకు చెందిన అల్లు జ్యోతి తదితర అనేక మంది రైతులు ఆదర్శ రైతులుగా పేరు సంపాదించారు. వీరిలో డ్రోన్ల దీదీలుగా కొంతమంది మహిళా రైతులు దేశ స్థాయిలోనే ఖ్యాతినార్జించారు. గతంలో ప్రధాని మోదీని కూడా కలిశారు. అలాంటి వారెవ్వరికీ అవకాశం లేకుండా అచ్చెన్నాయుడు మేనత్త కొడుకు దోమ మోహనరావు దంపతులకు ఆహ్వానం అందడం చర్చనీయాంశమైంది. ఇందులో బంధుప్రీతి తప్ప ఇంకేమీ లేదనే మాట వినిపిస్తోంది.

గుట్టుగా కేంద్రానికి ప్రతిపాదనలు..

గత వైఎస్ జగన్ ప్రభుత్వంలో పీఎం కిసాన్ ఫేషియల్ యాప్ అప్‌లోడ్‌లో, ఈ క్రాప్ నమోదులో దేశంలో మన రాష్ట్రం ముందంజలో నిలిచింది. దీనిలో భాగంగా రాష్ట్రం నుంచి ఐదుగురు రైతులను, వారి భార్యలను ఢిల్లీలోని జరిగే స్వాతంత్ర్య వేడుకలకు ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించింది. సాధారణంగా ఈ ప్రక్రియ అంతా వ్యవసాయ శాఖ ద్వారా జరుగుతుంది. కానీ దోమ మోహనరావు విషయంలో జిల్లా వ్యవసాయ అధికారులకు తెలియకుండా నేరుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ నుంచే ప్రతిపాదన వెళ్లినట్టు సమాచారం. వ్యవసాయ శాఖ మంత్రిగా అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రిగా రామ్మోహన్‌నాయుడు ఉండటంతో అనూహ్యంగా వారి స్వగ్రామమైన నిమ్మాడకు చెందిన దోమ మోహనరావు, ఆయన భార్య పుణ్యవతి పేర్లు కేంద్ర వ్యవసాయ శాఖ జాబితాలోకి చేరిపోయాయి.

తీరానికి త్రివర్ణహారం

భావనపాడు తీరం త్రివర్ణ శోభితమైంది. మత్స్యశాఖ డీడీ శ్రీనివాసరావు, టెక్కలి ఎఫ్‌డీఓ ధర్మరాజు పాత్రోలు స్థానిక మత్స్యకారులతో కలిసి కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ వేడుక నిర్వహించారు. రెండు బోట్లపై మువ్వన్నెల జెండాలను రెపరెపలాడించారు. కార్యక్రమంలో మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు గోరకల ఆదినారాయణ, మాజీ సర్పంచ్ కారాడ పోతయ్య, అడ్ల రాజేష్, దానేను, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

– వజ్రపుకొత్తూరు



వేడుకగా జెండా పండగ ర్యాలీ

శ్రీకాకుళం అర్బన్: దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు ప్రాణత్యాగం చేశారని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా హర్ ఘర్ తిరంగా జెండా కార్యక్రమంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాకుళంలోని ఐసీడీఎస్ కార్యాలయం నుంచి 80 అడుగుల రోడ్డు మీదగా ఆర్ అండ్ బీ బంగ్లా నుంచి డచ్ బంగ్లా వరకు భారీ ఎత్తున స్వయం సహాయక సంఘాల సభ్యులతో కలిసి కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. దీన్ని మంత్రి అచ్చెన్నాయుడు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు



నిధుల జీవోకు స్వతంత్రం రాలే..!

- ఆచరణకు నోచుకోని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటన
- పంద్రాగస్టు వేడుకలకు పెంచిన నిధులు విడుదల చేయని ప్రభుత్వం
- విడుదల చేసిన జీఓకు విలువ లేకుండా పోయిన వైనం
- పంచాయతీలకున్న జనరల్ ఫండ్స్ నుంచి సర్దుబాటు చేసుకోవాలని అధికారుల ఉచిత సలహా

జిల్లాకు రాని రూ.93.7 లక్షలు

జిల్లాలో 912 పంచాయతీలు ఉన్నాయి. వీటిలో 5వేల లోపు జనాభా ఉన్న పంచాయతీలు 887ఉండగా, 5వేలు దాటి జనాభా ఉన్న పంచాయతీలు 25 ఉన్నాయి. డిప్యూటీ సీఎం చేసిన ప్రకటన మేరకైతే వీటిన్నింటికి రూ.93.7 లక్షల మేరకు నిధులు విడుదలవ్వాలి. కానీ చిల్లిగవ్వ కూడా పంచాయతీలకు ప్రత్యేకంగా విడుదల చేయలేదు.

సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం:

‘పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించాలి. సర్పంచ్‌లు తలెత్తుకుని సగర్వంగా జెండా వందనం చేసేలా రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 15 వేడుకల నిర్వహణకు పంచాయతీలకు నిధులు కొరత లేకుండా చేశాం. చిన్న పంచాయతీలకు రూ.10వేలు, మేజర్ పంచాయతీలకు రూ.25వేలు సమకూర్చుతున్నాం. దానికోసం జీవోను కూడా జారీ చేశాం. పంచాయతీ సర్పంచ్‌లు సద్వినియోగం చేసుకోవాలని విన్నవించుకుంటున్నాను. పంద్రాగస్టుకే కాదు గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఈ రకంగా నిధులు విడుదల చేస్తాం.’

– ఆగస్టు 9, 10 తేదీల్లో డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ చేసిన ప్రకటన ఇది

కానీ ఇది ప్రకటనకు మాత్రమే పరిమితమైపోయింది. ఆగస్టు 15 వేడుకల కోసం పంచాయతీలకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. పైగా పంచాయతీల జనరల్ ఫండ్స్ నుంచి సర్దుబాటు చేసుకోవాలని రెండు రోజుల కిందట కొంతమంది సర్పంచ్‌లకు చెప్పారు. మరికొందరికైతే ఆ విషయం కూడా చెప్పలేదు. పంచాయతీరాజ్ మంత్రిగా పవన్ కల్యాణ్ చేసిన ప్రకటనను ప్రభుత్వం పక్కన పెట్టిందా? అంటే ఔననే చెప్పాలి. వాస్తవానికి ప్రతి సారీ పాఠశాలల్లో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరుగుతాయి. విద్యార్థుల మధ్య పోటీలు నిర్వహించడం వంటివి జరుగుతూనే ఉంటాయి. చాక్లెట్లు, బిస్కెట్ల పంపిణీ కూడా జరుగుతుంది. తామేదో కొత్తగా చేస్తున్నట్టు డిప్యూటీ సీఎం గొప్పగా ప్రకటనలు చేశారు. దాని కోసం 1994 నుంచి పంద్రాగస్టు వేడుకలకు నిధులు పెంచి ఇవ్వలేదని చెబుతూనే.., గత ప్రభుత్వంపై నిందలు వేశారు. మరి, ఇప్పుడేం చేసినట్టో వారికే తెలియాలి. నిధులు పెంచుతున్నట్టు ప్రకటన చేసి, జీఓ జారీ చేస్తే సరిపోదు కదా.. నిధులు సమకూర్చామని చెప్పిన మేరకు పంచాయతీలకు నిధులు అందాలని సర్పంచ్‌లు అంటున్నారు. డిప్యూటీ సీఎం చేసిన ప్రకటన మాత్రమే తమకు తెలుసని, ప్రత్యేక నిధులు ఇచ్చిందేమీ లేదని సర్పంచ్‌లంతా చెబుతున్నారు. రెండు రోజుల క్రితం సర్పంచ్‌ల శిక్షణ శిబిరాల్లో మాత్రం డిప్యూటీ సీఎం ప్రకటన మేరకు మీకున్న జనరల్ ఫండ్స్ నుంచి సర్దుబాటు చేసుకోవాలని మాత్రమే చెప్పారని వారు వాపోతున్నారు. మాకున్న నిధులు మేమే వాడుకుంటే.. మాకు అదనంగా వచ్చిందేంటని ప్రశ్నిస్తున్నారు. ఇందులో ప్రభుత్వం ప్రత్యేకంగా ఇచ్చిందేంటని అడుగుతున్నారు.

ఎలాంటి ఆదేశాలు రాలేదు..



ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వాతంత్ర్య దినోత్సవ ఖర్చులకు రూ.10 వేలు ప్రకటించడమే తప్ప మాకు ఎలాంటి ఆదేశాలు రాలేదు. ఇంటింటికీ జెండాలు ఇస్తామని చెప్పారు, అవీ ఇవ్వలేదు. మా సొంత ఖర్చులతోనే చేసుకున్నాం. దీనిపై ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాం.

– బవిరి రమణ, జేఆర్ పురం సర్పంచ్

నాకు ఎవరూ చెప్పలేదు..



కూటమి ప్రభుత్వం స్వాతంత్ర్య వేడుకలకు రూ.పది వేలు ఇస్తామని ప్రకటించిందే తప్ప మాకైతే ఎవరూ చెప్పలేదు. ఎప్పటిలాగే సొంత ఖర్చులతో చేయాల్సి వచ్చింది. సర్పంచ్‌లతో ప్రభుత్వ పాఠశాల వద్ద జెండా వందనం చేయిస్తామని ప్రకటన చేయడమే తప్ప స్థానికంగా విద్యా కమిటీ చైర్మన్లతో జాతీయ జెండాను ఎగురవేశారు.

– మీసాల రామారావు, దేరసాం సర్పంచ్

సేవకు సత్కారం

స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేతులమీదుగా ఈ పత్రాలను అందించారు.

– శ్రీకాకుళం పీఎన్ కాలనీ, క్రైమ్




పీవీ రమణ | టి.సూర్యనారాయణ, దఫేదార్ | బి.రాజేష్, ఎస్ఐ | జి.సూరిబాబు, డేటా ఎంట్రీ ఆపరేటర్ | కె.కిశోర్, ఆఫీస్ సబార్డినేట్ | ఎం.రమేష్, రికార్డ్ అసిస్టెంట్ | వై.ప్రహర్షిణి, జూనియర్ అసిస్టెంట్ | జి.స్పందన, సీనియర్ అసిస్టెంట్ | జేడీఎస్ మణికంఠ, సీనియర్ అసిస్టెంట్ | శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ | డాక్టర్ జి.మీనాక్షి, డీఎంహెచ్‌ఓ | బి.శాంతిశ్రీ, సివిల్ సప్లై అధికారి

సిహెచ్ పాపారావు | డి.అనురాధ, డిప్యూటీ తహసీల్దార్ | పి.మనస్వతి, వీఆర్‌ఓ | ఎం.రాజారావు, జూనియర్ అసిస్టెంట్ | ఎస్.భానుచంద్రరావు, వీఆర్‌ఓ | ఉమామహేశ్వరరావు, వీఆర్వో | గిన్ని కోదండరావు, కంప్యూటర్ ఆపరేటర్ | రషీద్ అహ్మద్, డీటీ | విజయ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ | వై.లీలామణి, జూనియర్ అసిస్టెంట్ | పి.అఖిల్ కుమార్, వీఆర్‌ఓ | సిహెచ్ భీమారావు, సీఎస్‌డీటీ



మంత్రి చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న జిల్లా వ్యవసాయాధికారి కె.శ్రీధర్



ఎ.సత్యనారాయణ, పీసీ | జి.మురళీకృష్ణ, పీసీ | కె.జగదీశ్వరరావు, ఏఆర్ | బి.మల్లేశ్వరరావు, ఏఆర్ | బి.షణ్ముఖరావు, పీసీ | బొడ్డ అనూష, డబ్ల్యుపీసీ | ఎం.జగన్మోహనరావు, పీసీ | పి.మాధవరావు, పీసీ | ఎల్.అప్పారావు, ఎఎస్ఐ | కె.లక్ష్మణరావు, పీసీ | ఆర్.సూరిబాబు, పీసీ | ఎస్ వెంకునాయుడు, పీసీ | యు రామారావు, వీఏస్ | బి గోవిందరావు, ఎంఎస్ | ఎ వెంకటరావు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే | సుధీర్‌కుమార్ సాహు, ఆఫీస్ సబార్డినేట్ | పి.అనిల్, డీఈవో | ఎస్.మురళి, డీటీ | ఆర్ అప్పలరాజు, యూడీ ఆర్‌ఐ | డి.రామకృష్ణ, డీటీ

పి.ఈశ్వరరావు, పీసీ | పి.సన్యాసిరావు, పీసీ | డీకేజీ భరత్‌రెడ్డి, పీసీ | ఎం.జగదాంబ, డబ్ల్యు హెచ్‌సీ | ఏపీ శ్రీనివాసరావు, క్లూస్ టీమ్ | జి.సూర్యనారాయణ, హోంగార్డు | టి.దమయంతి, డబ్ల్యుహెచ్‌జి | కె.రాజశేఖర్, ఎఫ్ఆర్‌ఓ | ఎం.నిహారిక, ఎఫ్ఆర్‌వో | ఐ.ప్రశాంతి, జూనియర్ అసిస్టెంట్ | డి.సత్యారావు, ఎస్ఐ | ఎస్‌వి రమణ, సీఐ | బి.రామారావు, ఎస్ఐ | డీవీవీ సతీష్‌కుమార్, సీఐ | ఎన్ చంద్రరెడ్డి, కానిస్టేబుల్ | ఎస్.లక్ష్మి, ఎస్ఐ | పి.రామచంద్రకుమార్, ఇన్‌స్పెక్టర్ | ఆర్.జైభీమ్, ఇన్‌స్పెక్టర్ | ఎ.ఉమామహేశ్వరరావు, వార్డర్ | జి.స్వామి దివాకర్ నాయుడు, జైలర్

ఎన్.రవిప్రసాద్, ఏడీ | పి.రమణ, జేఎల్ఎం | పి.రామచంద్రుడు, లైన్ ఇన్‌స్పెక్టర్ | ఎం.ప్రభాకరరావు, జేఏ | కె.రాధాకృష్ణ, ఎస్ఏ | ఎల్.బిజయకుమార్, డ్రైవర్ | ఎ ఉమామహేష్, టీఏ | ఆర్.గోవిందపట్నాయక్, సూపరింటెండెంట్ | కె.ధనుంజయరావు, ఏఈ | బి.శేఖర్‌రావు, ఈఈ | జి.పూర్ణమ్మ, ఏఈ | జి.సతీష్‌కుమార్, ఏఈ | ఎ జ్యోత్స్న, జూనియర్ ఆడిటర్ | బి.ప్రదీప్‌కుమార్, ఎస్ఏ | ఐవీకే రాజు, డ్రైవర్ | టి.భీమారావు, ఫైర్‌మెన్ | కె.రామారావు, ఎల్ఎఫ్ | ఎస్.సుధారాణి, వార్డర్ | మురళీ మోహనరావు, వార్డర్ | పి.లక్ష్మణరావు, హెడ్ వార్డర్

ఎన్.శేఖర్‌బాబు, ఏఎస్ఓ | టి.అప్పారావు, డీఎస్ఓ | పీకే ప్రవీణ్‌కుమార్, ఏఈఈ | ఎస్.శ్రీనివాసరావు, జేఏ | టీవీవీఎం రాజు, ఏఈఈ | దాసరి కోటయ్య, డిప్యూటీ ఈఈ | ఎన్.విజయశ్రీను, డిప్యూటీ ఈఈ | యు.శివ, ఇంజినీరు | జి.శివకుమార్, ఇంజినీర్ | జి.రాజకిశోర్, ఎంఈవో | ఎచ్చెర్ల ప్రియాంక, ఎస్ఏ | ఎ.సూర్యప్రకాష్, సీనియర్ అసిస్టెంట్ | బి.లక్ష్మి, జేఎల్ | పి.అనితారాణి, లెక్చరర్ | లంక రమణమ్మ, జేఏ | పి.కవిత, ఎస్ఎల్ | పి.చంద్రశేఖర్, ఎస్ఏ | ఆర్.హరిత, లెక్చరర్ | సీహెచ్ కృష్ణారావు, లెక్చరర్ | కొర్ల స్వప్నమాలిని, అసిస్టెంట్ ప్రొఫెసర్

కె.రాజారమేష్, ఇన్‌స్పెక్టర్ | బి.సుజాత, ఓఎస్ | టి.జయ, సూపరింటెండెంట్ | కె.సత్యనారాయణ, జేఏ | ఎ.సంతోష్‌కుమార్, ఎస్ఏ | దానేటి నవీన్, కేస్ వర్కర్ | వి.గోవిందరావు, ఓఎస్ | ఎం.మల్లేశ్వరరావు, పీడీ | కె.శేషగిరిరావు, డీఎల్‌ఎంపీ | మహ్మద్ సిరాజ్, డీపీవో | వై.అప్పలరాజు, కంప్యూటర్ ఆపరేటర్ | కేవీవీజీ ఈశ్వరరావు, ఏపీఎం | కూన శ్రీనివాసరావు, స్వీపర్ | టి.తరుణ్‌కుమార్, జేఏ | పి.సుజాత, సెక్రటరీ | ఎ.శ్రీనివాసరావు, ఎస్ఏ | ఎల్ విద్యాసాగర్, ఓఎస్ | బి శేఖర్, టైపిస్ట్ | యు.సత్యనారాయణ, ఎస్ఏ | పీవీఎస్ జయపాల్, జేఏ

ఎస్.భార్గవి, టెక్నికల్ అసిస్టెంట్ | ఎం.సౌమ్య, బీటీఎం | ఎల్.కిరణ్‌కుమార్, వీఏఎస్ | ఆర్.ఆనందరావు, ఏడీ | పి.తిరుమలరావు, వీఎల్‌ఓ | పి.లతశ్రీ, ఎంపీవో | వై.సురేష్, ఎంపీవో | సీహెచ్ నవీన్, వీపీఏ | ఎస్.మునలి నాయుడు, ఎఫ్‌డీఓ | కె.రవికుమార్, ఎఫ్‌డీవో | కె.గంగాధరరావు, ఎఫ్‌డీఓ | ఎం.కృష్ణవేణి, ప్రిన్సిపల్ | ఎ.అప్పన్న, జేఎల్ | ఎల్.అశోక్‌కుమార్, టైపిస్ట్ | డి.సౌజన్య, మేనేజర్ | కె.కిశోర్‌కుమార్, చీఫ్ మేనేజర్ | జి.సరోజనమ్మ, హెచ్‌డబ్ల్యూఓ | కె గురునాథరావు, కుక్ | ఇ.తిరుపతిరావు, డబ్ల్యుఈఏ | ఎల్.నూకరాజు, హెచ్‌డబ్ల్యూఓ

సూరాడ రాజేశ్వరి, ఆశా వర్కర్ | జర్జాపు సత్యవతి, ఏఎన్ఎం | ఆర్.సాయి సత్య గ్రీష్మ, మెడికల్ ఆఫీసర్ | ఐ అప్పన్న, వెయిట్ లిఫ్టింగ్ కోచ్ | కె.హరికృష్ణ, వాలీబాల్ కోచ్ | పైడి తులసీరావు, కంప్యూటర్ ఆపరేటర్ | దుంపల త్రినాథ్, వీహెచ్ఏ | శ్రీరామమూర్తి, హార్టికల్చర్ అధికారి | ఎస్‌టీపీ శ్రీనాథ్, గైడ్ | బి.అవినాష్, ఏఈ | వై.అప్పలస్వామి, ఆర్‌ఓ | ధనాల కృష్ణమూర్తి, పీహెచ్ వర్కర్ | పి.మణికంఠ, గ్యాంగ్‌మజ్దూర్ | ఆర్.జనార్దన్, చైన్‌మెన్ | బి.పద్మప్రియ, ఎస్ఏ | బి సాయిరాం, ఎన్‌టీపీ | ఎస్ వెంకటరమణ, ఈఎస్‌సీ | ఎస్ సత్యప్రసాద్, పీఆర్వో | ఎన్ రాజు, డివిజనల్ పీఆర్వో | ఎం విశ్వనాథం, జేఏ

తమ్మినేని సౌజన్య, మెడికల్ ఆఫీసర్ | ప్రకాష్‌వర్మ, సివిల్ సర్జన్ | కె శేషగిరిరావు, అసిస్టెంట్ డైరెక్టర్ | పి సావిత్రి, ఏఎఫ్ఓ | ఎస్.విజయ, ప్రొఫెసర్ | జి.వెంకటరమణ, ల్యాబ్ టెక్నీషియన్ | ఎం.ధర్మేంద్ర, శానిటేషన్ వర్కర్ | ఎం.అప్పారావు, అటెండర్ | దుమ్ము రమణమ్మ, వైద్య మిత్ర | దేవాది చిన్నారావు, వైద్యమిత్ర | సూర్య ప్రకాష్, సీనియర్ అసిస్టెంట్ | ఎ.యుగంధరరావు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ | పి.చక్రపాణి, పీసీ | డాక్టర్ ఉత్తమరాజు, మెడికల్ ఆఫీసర్ | డాక్టర్ టి.రమేష్‌బాబు, మెడికల్ ఆఫీసర్ | కె.రామ్మూర్తి, పీజీటీ | కళ్ల రాజు, లైబ్రేరియన్ | ఎన్.దాయిరతన్, లైబ్రేరియన్ | ఆర్.శివధనుడు, ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్ | కె.వెంకటేష్, డీపీఓ

సంతోష్ సుగ్గు, ఏఈఈ, ట్రాన్స్‌కో | జి.స్వప్న, డీఈఓ | ఆర్.భాగ్యరేఖ, సీనియర్ అకౌంటెంట్ | ఎన్.శ్రీదేవి, అసిస్టెంట్ హైడ్రాలజిస్ట్ | బి.శైలజ, ఎస్‌డీటీ | కె.ఉమ, కండక్టర్ | ఎన్.శ్రీనివాసరావు, టెక్కలి డీఎం | ఎం.రాము, ఐటీ మేనేజర్ | డి.శ్రీరాములు, డీఈ | డి రోజా, జేఏ | కొర్ను అప్పన్న, పంచాయతీ సెక్రటరీ | ఎస్.ఉదయ్‌కుమార్, జిల్లా కోఆర్డినేటర్ | ఆర్ వేణుగోపాల్, జీఎస్‌టీడీ | వి.చంద్రకళ, డీపీసీ | ఎస్.సూర్యచంద్ర, ఎస్ఏ | బోర శ్రీధర్, ఎస్ఏ | పీవీ రమణ, ఎస్‌టీడీ | ఎ.శరత్‌చంద్ర, కార్మిక శాఖ జేఏ | డి.ఫణిభూషణ్ రెడ్డి, ఏడీ మైన్స్ | పి.సంతోష్, సీనియర్ అసిస్టెంట్



కిరణ్‌కుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ | పి.రాజగోపాలరావు, ఎక్సైజ్ ఎస్ఐ | టి.రేవతి, జేఏ, ఎక్సైజ్ | దక్షిణామూర్తి, ఏపీఎస్ఆర్టీసీ | రమేష్ పాండే, టీఏ | ఎ.శ్రావణ్‌కుమార్, హెచ్‌ఆర్ మేనేజర్ | ఎస్.ప్రేమలత, ఏపీవో | తర్రా అయ్యన్ననాయుడు, ఎఫ్ఏ | హనుమంతు జగదీష్, 108 | పి.శ్రీనివాసరావు, యూనియన్ బ్యాంక్ మేనేజర్ | ఉమామహేశ్వరరావు, ఎస్‌జీవో | మోహనరావు, దబ్బపాడు | హర్షవల్లి లయన్స్ క్లబ్ | సద్గుణమూర్తి

నిమ్మాడలో దోమల నివారణకు చర్యలు

కోటబొమ్మాళి: 'సాక్షి' పత్రికలో గురువారం ప్రచురితమైన 'డెంగీ మృతిపై తూతూమంత్రంగా విచారణ' కథనానికి జిల్లా వైద్యాధికారులు స్పందించారు. తక్షణమే నిమ్మాడ కాలనీలో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో నిమ్మాడ పీహెచ్‌సీ వైద్యుడు సురేష్‌కుమార్, సిబ్బంది బుధవారం నిమ్మాడ కాలనీలో ఫాగింగ్ చేశారు. అనంతరం నీలమ్మ కుటుంబాన్ని పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇంటింటి ఆరోగ్య సర్వే చేపట్టి నివేదిక పంపాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ అడిషనల్ డైరెక్టర్ నుంచి ఆదేశాలు జారీ అయినట్లు పీహెచ్‌సీ వైద్యుడు సురేస్‌కుమార్ తెలిపారు.



ఫాగింగ్ చేస్తున్న వైద్య సిబ్బంది

క్లుప్తంగా

నిలిచిన సీటీ స్కాన్ సేవలు

టెక్కలి రూరల్: టెక్కలి జిల్లా ఆస్పత్రిలో గత రెండు రోజులుగా సీటీ స్కాన్ సేవలు నిలిచిపోయాయి. దీంతో రోగులకు ఇబ్బంది తప్పడం లేదు. జాతీయ రహదారికి అనుకుని ఉన్న ఈ జిల్లా ఆస్పత్రిలో రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటాయి. ఈ నేపథ్యంలో ఇక్కడ సీటీ స్కాన్ అందుబాటులో లేకపోతే శ్రీకాకుళం వరకు వెళ్లాల్సి వస్తుంది. మరో రెండు రోజుల్లో సీటీ స్కాన్ సేవలు అందుబాటులోకి వస్తాయని అక్కడ సిబ్బంది తెలిపారు.

జెమ్స్‌లో ఉచితంగా కాక్లియర్ ఇంప్లాంట్ చికిత్స



కాక్లియర్ ఇంప్లాంట్ చికిత్స చేసుకున్న పాపతో జెమ్స్ వైద్యులు

శ్రీకాకుళం రూరల్: రాగోలు జెమ్స్ ఆస్పత్రిలో పుట్టుకతో మూగ, చెవుడు సమస్య ఉన్న చిన్నారులకు ఎన్‌టీఆర్ వైద్యసేవ ద్వారా ఉచితంగా కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్స నిర్వహించనున్నట్లు ఆస్పత్రి డైరెక్టర్ కె.సుధీర్ గురువారం తెలిపారు. జలుమూరు మండలం, యర్రన్నపేట గ్రామానికి చెందిన పైడి అచ్చెన్న సుజాత దంపతుల కుమార్తె రోహిణి పుట్టుకతో ఈ సమస్యతో బాధ పడుతోంది. ఈ చిన్నారికి రూ.15లక్షల ఖర్చుతో ఉచితంగా శస్త్రచికిత్సను నిర్వహించారు. 15 రోజుల పర్యవేక్షణ తర్వాత పాప అందరిలాగే స్పందించిందని తల్లిదండ్రులు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీలలిత, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్‌రెడ్డి, సర్జరీ నిర్వాహకులు కృష్ణ కిశోర్, డాక్టర్ తాతారావు, తదితరులు పాల్గొన్నారు.

బస్సు ఢీకొని సీఐఎస్ఎఫ్ జవాను మృతి

ఆమదాలవలస: దివంజిపేట జంక్షన్ సమీపంలోని అలికాం బత్తిలి రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పేడాడ రాము (35) అనే సీఐఎస్ఎఫ్ జవాను మృతి చెందాడు. ఆమదాలవలస ఎస్ఐ కె.వెంకటేష్ తెలిపిన వివరాల మేరకు.. కొత్తూరు మండలం కలిగాం గ్రామానికి చెందిన రాము సీఐఎస్ఎఫ్ జవానుగా విశాఖపట్నంలో విధులు నిర్వహిస్తున్నాడు. అతను గురువారం ఆమదాలవలస నుంచి హిరమండలం వైపు తన స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా.. హిరమండలం వైపు నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు వంశధార కుడి ప్రధాన కాలువపై ఉన్న వంతెన మలుపు వద్ద రాము బండికి ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. రాము హెల్మెట్ ధరించి ఉన్నా తలకు దెబ్బ తగిలి తీవ్రంగా రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య పార్వతి, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. భార్య పార్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం శ్రీకాకుళం సర్వజన ఆస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులతోపాటు, ఆ గ్రామానికి చెందిన పలువురు ఆమదాలవలస పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకొని బస్సు డ్రైవర్‌పై చర్యలు చేపట్టాలని ఆందోళనకు దిగారు.

కలిగాంలో విషాద ఛాయలు

కొత్తూరు: కలిగాం గ్రామానికి చెందిన పేడాడ రాము రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. యువకుడు విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో సీఐఎస్ఎఫ్ జవానుగా పనిచేస్తున్నాడు. వరలక్ష్మీ వ్రతం కోసం ఇంటికి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కుమారుడి మరణవార్త విని తల్లిదండ్రులు వెంకన్న అమ్మాయమ్మ కన్నీరు మున్నీరయ్యారు.





రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీఐఎస్ఎఫ్ జవాన్ రాము ఇన్‌సెట్‌లో పేడాడ రాము(ఫైల్)

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రాజీవ్‌గాంధీ బస్ స్టేషన్ వద్ద ఓ వ్యక్తి విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. మూడు రంగుల జెండా బ్యాండ్ చేత పట్టుకుని నిర్మాణంలో ఉన్న బస్టాండ్‌పైకి వెళ్లగా అక్కడ విద్యుత్‌షాక్ తగిలి కిందకు పడిపోయాడు. దీన్ని చూసిన చుట్టుపక్కల వారంతా ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. ఈ యువకుడు రెండు రోజులుగా ఇక్కడే ఉంటున్నాడని, కాస్త మతిస్థిమితం తప్పిందని స్థానికులు చెబుతున్నారు. కాశీబుగ్గ పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుని వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

అమానుషం..

ఉదయం ఎనిమిది గంటలకు ఈ సంఘటన జరగ్గా.. పదకొండు గంటలకు పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అయితే అంబులెన్స్‌లోకి మృతదేహాన్ని ఎక్కించేందుకు ఇద్దరు వ్యక్తులకు పని అప్పగించారు. మద్యం మత్తులో ఉన్న ఆ ఇద్దరూ మృతదేహాన్ని ఎత్తే క్రమంలో రెండుసార్లు కింద పడేశారు. చూసిన వారంతా అయ్యో పాపం అనుకున్నారు. బియ్యం మూట ఎత్తినట్టుగా కనీస మర్యాద పాటించకుండా మృతదేహాన్ని ఎక్కించిన తీరు చూసి స్థానికులు అసహనం వ్యక్తం చేశారు.



విద్యుత్ షాక్‌తో మృతి చెందిన యువకుడు

సిపాయి నుంచి సుబేదార్ మేజర్ స్థాయికి ఎదిగి..

కంచిలి: మండలంలోని కేసరపడ గ్రామానికి చెందిన కప్పల శ్యామ్‌గుణ దేశసేవలో సిపాయిగా చేరి, అంచెలంచెలుగా ఎదిగి సుబేదార్ మేజర్ స్థాయికి చేరారు. పని తీరుకు గుర్తుగా తన విధి నిర్వహణలో ఎన్నో అవార్డులు తీసుకున్నారు. తాజాగా 78వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న అస్సాం గౌహతిలోని నార్త్ ఈస్ట్ సెక్టార్‌లో 73 మీడియం రెజిమెంట్ క్యాంప్‌లో కమాండెంట్ కల్నల్ అరవింద్ వన్నూరు చేతులమీదుగా 'హానరీ కెప్టెన్'గా గురువారం మెడల్‌ను అందుకున్నారు. కేసరపడ గ్రామానికి చెందిన దివంగత లచ్చయ్య–చంద్రమ్మల మూడో సంతానం శ్యామ్‌గుణ. శ్యామ్ పెద్దక్క కంచిలి మండల జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, తల్లి చంద్రమ్మ కేసరపడ పంచాయతీ సర్పంచ్‌గా ఉన్నారు. ఈయన 1991 నుంచి ఆర్మీలో సేవలందిస్తున్నారు.



గౌహతి క్యాంప్‌లో కమాండెంట్ కల్నల్ అరవింద్ వన్నూరి చేతులమీదుగా అవార్డు మెడల్ స్వీకరిస్తున్న సుబేదార్ మేజర్ శ్యామ్‌గుణ

సబ్ కలెక్టర్ కార్యాలయ ఉద్యోగికి గాయాలు

టెక్కలి రూరల్: మండలంలోని చిన్ననారాయణపురం గ్రామ సమీప రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సబ్ కలెక్టర్ కార్యాలయ ఉద్యోగి, అతని కుమార్తెతో పాటు మరో వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. సంతబొమ్మాళి మండలం చెలగపేట గ్రామానికి చెందిన ఎ.చంద్రమౌళి అతని కుమార్తె లిఖితను తీసుకుని సబ్ కలెక్టర్ కార్యాలయంలో పంద్రాగస్టు వేడుకలో పాల్గొని తిరిగి వస్తుండగా చిన్ననారాయణపురం గ్రామ సమీపంలో గల్లి నౌపడకు చెందిన వాకాడ జగన్ అనే యువకుడు తన ద్విచక్రవాహనంపై ఎదురుగా వచ్చి వీరి వాహనాన్ని ఢీకొట్టాడు.

దీంతో రెండు వాహనాలపై ఉన్న ముగ్గురికీ గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను టెక్కలి జిల్లా ఆస్పత్రికి తరలించారు. జగన్ పరిస్థితి విషమంగా ఉండడంతో శ్రీకాకుళం రిమ్స్‌కు రిఫర్ చేశారు. టెక్కలి పోలీసులు వివరాలు సేకరించి కేసు నమోదు చెయ్యనున్నట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది ఆస్పత్రికి చేరుకున్నారు.



తీవ్రగాయాలకు గురైన జగన్